# బహుముఖ ప్రజ్ఞాశాలి

**వృత్తిరీత్యా డాక్టర్.** రచన, చిత్రకళలు ప్రవృత్తి. అయితే ఎందులో ఉన్నా తనకంటూ గుర్తింపు పొందడమే ఆమె ప్రత్యేకత. బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరొందిన డాక్టర్ గాయత్రీదేవి గురించి నేటి హృదయరాగం...

## హృదయరాగం



ముంబై సెంట్రల్, న్యూస్‌లైన్:

కొందరు ఏదో ఒక ప్రత్యేక రంగంలోనే ఎదగడానికి కృషి చేస్తారు. ఆ రంగంపైనే అభిలాష కలిగి ఉంటారు. అయితే డాక్టర్ గాయత్రీదేవి మాత్రం ఒక్క వైద్య రంగంలోనే కాకుండా రచనా, చిత్రకళా రంగాలలోనూ ప్రశంసలు, జాతీయ బహుమానాలు పొందుతున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా వెలుగొందుతున్నారు. స్వరాష్ట్రానికి దూరంగా ఉన్నా మాతృభాషపై మమకారంతో తెలుగులో కథలు, నాటికలు, ఆయుర్వేద వ్యాసాలను ఆమె రాశారు. స్వతహాగా డాక్టర్ అయిన ఆమె మహిళల రచనలు, వారి ఆరోగ్యానికి సంబంధించిన పుస్తకాలు కూడా రాశారు. కాగా, ఈమె రచనలు దాదాపు అన్ని తెలుగు వార్తా పత్రికలు, పక్ష పత్రికలలోనూ ప్రచురితమయ్యాయి. కొన్ని వార్తా పత్రికలలో, ఆధ్యాత్మిక మాస పత్రికలలో పాఠకులు అడిగే వైద్యపరమైన సమస్యలకు సలహాలు,సూచనలను అందిస్తున్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా తంజావూర్ శైలిలో వివిధ పురాణ గాథ లకు సంబంధించిన చిత్రకళలను రూపొందిస్తున్నారు గాయత్రీదేవి.

వివిధ్న రంగాలలో కృషి చేస్తూ, అటు మాతృ భాషకు, ఇటు సనాతన భారతీయ వైద్యం, సంస్కృతి, సంప్రదాయాల అభ్యున్నతికి కృషి చేస్తున్న గాయత్రీ దేవి అనుభవాలు ఆమె మాటల్లోనే... స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ. ఆకాశవాణి శ్రోతలకు సుపరిచితులైన ఉషశ్రీ నాన్నగారు. చిన్నతనం నుంచి ప్రముఖులతో కూడుకున్న వాతావరణంలో పెరిగినందువల్ల ఊరికే కాలక్షేపం చేస్తూ గడపడం అలవాటు కాలేదు. ఈ కారణంగానే చిన్నతనం నుంచి ఏదో ఒక వ్యాపకంలో నిమగ్నమయ్యాను. ముఖ్యంగా నాన్న గారి ప్రభావం కారణంగా చిన్న చిన్న కథలు, లఘు నాటికలు రాయడం బాగా అలవాటయింది.

1972లో ఏదో తరగతిలో ఉన్నప్పుడు 'మా రిద మనిషి', 'కళ్యాణి' అనే రెండు నాటకాలను రచించి దర్శకత్వ బాధ్యతలతోపాటు, ప్రధాన పాత్రలనూ పోషించాను. 1977లో ఎమ్మెస్సీ

మిగతా 8వ పేజీలో ▶

# బహుముఖ ప్రజ్ఞాశాలి



కుటుంబసభ్యులతో గాయత్రీదేవి

▶ 7వ పేజీ తరువాయి

సమయంలో అప్పటి నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని రాసిన చిన్న కథ 'దేవత' ఆకాశవాణిలో ప్రసారమయ్యింది. బీఏఎమ్మెస్ చదువుతున్నప్పుడు కూడా కళాశాలలో నాటకాలు, నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నాను. ముఖ్యంగా ఆయుర్వేదంపై అనేక వ్యాసాలు రాశాను. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నప్పుడు పయోజన విద్యపై జాతీయ స్థాయిలో నిర్వహించిన వ్యాస రచనలో తెలుగు భాషా విభాగంలో పురస్కారం లభించింది. గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ వ్యాసం రాశా. చిన్నతనం నుంచి ప్రారంభమయిన నా రచనా ప్రస్థానం పెళ్లి అయిన తర్వాత మరింత పెరిగింది. మేనత్త అబ్బాయి రామశాస్త్రితో వివాహం జరగడంతో మా ఇద్దరి భావాలు చాలా కలిశాయి. ముఖ్యంగా ఆయనకు కూడా రచనల పట్ల మక్కువ ఉండడంతో నాకు సలహాలు, సూచనలు ఇచ్చేవారు. ఇద్దరం కలిసి కొన్ని రచనలు కూడా చేశాం. ఆయన కూడా అనామకుడు పేరుతో చాలా కథలు రాశారు.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చీఫ్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నప్పటికీ తీరిక సమయాల్లో రచనలు చేస్తుంటారు. ఆంగ్ల భాషలో రాసిన పుస్తకాలకు మూడుసార్లు చిల్డ్రన్స్ బుక్ ట్రస్ట్ వారి బహుమానం జాతీయ స్థాయిలో లభించింది. మొదట్లో రాసిన '' అర్ష వైద్యశాల అన్ ఐనిస్టిట్ ఆఫ్ ఆయుర్వేద '',' వై ఆఫ్ హెర్బ్స్'' పుస్తకాలకు చిల్డ్రన్స్ బుక్‌ట్రస్ట్ వారి బహుమానాలు లభించగా, ఇటీవల ' వాక్ విత్ హనుమాన్ టు బిల్డ్ యువర్ పర్సనాలిటీ' అనే పుస్తకానికి గత నెలలో జాతీయ బహుమానం లభించింది. ఇప్పటి వరకు 25కు పైగా కథలు, పది రేడియో నాటకాలు, కొన్ని వందల ఆయుర్వేద వ్యాసాలు రాశాను. భారతీయ పురాతన వైద్యమైన ఆయుర్వేదాన్ని సమాజానికి మరింత తెలియజేయాలనే సంకల్పంతో ''ప్రకృతి వరాలు'' అనే పుస్తకాన్ని రెండు భాగాలుగా రాసి, మొదటి భాగాన్ని నాలుగుసార్లు ప్రచురించాం. మహిళలకోసం ప్రత్యేకంగా ''అమ్మాయి అమ్మ అమ్మమ్మ'' అనే ఆయుర్వేద గ్రంథాన్ని కూడా రచించాను. నాన్నగారి జ్ఞాపకార్థం ఉషశ్రీ మిషన్ అనే సంస్థను స్థాపించి ప్రతి ఏటా స్వస్థలంలో రామాయణ, భారత మహా కావ్యాలపై సభలు, పాఠశాల విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలను తోబుట్టువులతో కలిసి నిర్వహిస్తున్నాం. అదేవిధంగా ఆధ్యాత్మిక రంగంలో కృషి చేసేవారికి ప్రతి ఏటా అవార్డును ప్రదానం చేస్తున్నాం. మా ఏకైక సంతానమైన అపరాజిత రచించిన 'ఐటీ హాపెండ్ వన్ నైట్' అనే కథకు చిల్డ్రన్స్ బుక్ ట్రస్టువారి బహుమతి లభించింది.